31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 21 డిసెంబర్ 2025 పేజీలు : 8

## కోటిలింగాలలో భక్తుల సందడి

**-రాబోయే పుష్కరాలకు ముందస్తు చర్యలు చేపట్టాలి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 20.:** జగిత్యాల జిల్లా కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయానికి గోదావరి పుణ్యస్నానాలు ఆచరించడానికి శనివారం అధికసంఖ్యలో భక్తులు విచ్చేశారు.గోదావరి స్నానాల అనంతరం కోటేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.కోటిలింగాలకు రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతుంది. ఆహ్లాదకర వాతావరణం, స్నానాలకు గోదావరితీరం అనుకూలంగా ఉండడం,ఎల్లంపల్లి రిజర్వాయ ర్ గామారినగోదావరిలో బోటింగ్ సదుపాయం, కోటేశ్వరస్వామి ఆలయం ఉండడంతో భక్తులు అధికాసంఖ్యలో వస్తున్నారు. దీనితో రాబోయే పుష్కరాలకు 2లో

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జయప్రదం చేయాలి

**-రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి**

**- రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**చురకలు విలేఖరి జగిత్యాల, డిసెంబర్, 20:** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పై రాష్ట్ర రవాణా శాఖ ఆద్వర్యంలో రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సి.ఎస్ రామకృష్ణ రావు, స్పెషల్ సి.ఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. శనివారం జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు.ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రవాణాశాఖ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ చాలా మంది పాటించడంలేదన్నారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రయాణ సమయంలో చేసే చిన్న పొరపాటు వల్ల మీతోపాటు ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. అందువల్ల తాము రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల క్యాలెండర్ రూపొందించాలని తెలిపారు. నెలకు ఒక్కసారి వివిద రకాల కార్యక్రమాలు నిర్వహించాలని ఇట్టి కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆర్టిసి, ఎడ్యుకేషన్, పోలీస్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, లతో పాటు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి రోడ్డు ప్రమాదలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రత్యేక అవగాహన 2లో

## హుజురాబాద్ బీజేపీలో ఏం జరుగుతోంది?





**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్) :** పంచాయతీ ఎన్నికలు బీజేపీలో చిచ్చు రేపాయి. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో హుజురా బాద్ నియోజకవర్గంలోని బీజేపీలోని రెండు గ్రూపులు అంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గం, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వర్గాల మధ్య సమన్వయం లేకపోవడంతో రెండు వర్గాలు ఎవరికి వారే పనిచేసారు. బండి వర్గం అనుచరులు వారి అభ్యర్థులను నిలపగా, ఈటల వర్గం కూడా అభ్యర్థు లను నిలిపింది. మొత్తానికి బీజేపీకి 24 సీట్ల దాకా వచ్చాయి.

**అసలేం జరిగింది?**

బండి సంజయ్ వర్గానికి చెందిన నేతలు గ్రామాల్లో అభ్యర్థులను నిలబెట్టారు. అయితే.. వారు ముందుగానే ప్రచారా నికి ఈటల రాజేందర్ ను ప్రచారానికి పిలవొద్దని, ఆలా అయితే తాము ప్రచారానికి "ఆర్థిక సహాయం" అందిం చమని హెచ్చరించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో హుజురాబాద్ మండలం పెద్దపాపయ్య పల్లి, తుమ్మనపల్లి సర్పంచ్ 2లో

## మంథని నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతా

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు.**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20. :** మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంథని%-% మల్హర్ మధ్యగలమానేరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, అప్రోచ్ రోడ్డుకు రూ.203 కోట్ల నిధులు మంజూరు-నిధులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేయించగా ప్రజలు హర్షం వ్యక్తం చేసి శ్రీధర్ బాబుకు కృతజ్ఞత తెలుపుతు న్నారు.మంథని మండలం మానేరు నదిపై ఆరెంద మీదుగా దామెరకుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామరకుంట రోడ్డు వరకు అప్రోచ్ రోడ్డుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ నుండి 203 కోట్ల రూపాయల నిధులను తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం మంజూరు చేయించారు.మంథని మండలములోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామేరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు 203 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ నుండి మంజూరు చేశారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు, 2లో

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



**చురకలు విలేఖరి ధర్మపురి, డిసెంబర్, 20:** ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిం చిన ధర్మపురి నియోజకవర్గ క్రిస్మస్ వేడు కల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జె.ఎస్. లత, జిల్లా అధికారులతో కలిసి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమ ణులకు హృదయ పూర్వక క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, సౌభ్రాతృత్వాలకు ప్రతీక అని పేర్కొన్నా రు. అన్ని మతాలను సమానంగా గౌర వించే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఐక్యతను కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.క్రైస్తవ మైనారిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి అన్నారు. రానున్న రోజుల్లో క్రైస్తవ మైనారిటీలకు మరింత మెరుగైన సహకారం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు.ఈ క్రిస్మస్ వేడుకలు సమాజంలో ఐక్యత, సోదర భావాన్ని మరింత బలోపేతం చేశాయని మంత్రి పేర్కొన్నారు.క్రైస్తవ సంఘాల నాయకు లు, పాస్టర్లు, అధికారులు పాల్గొన్నారు.



## కోటిలింగాలలో

# భక్తుల సందడి

**మొదటి పేజీ తరువాయి...**
ఈ ప్రదేశానికి ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందస్తుగానే తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.వెల్గటూర్ నుండి కోటిలిం గాల కు వెళ్లే రహదారిని విస్తరిం చాల్సిన అవసరం ఉంది. గత పుష్కరాల సమయంలో ఇరుకు గా ఉన్న ఈ రోడ్డుతో ట్రాఫిక్ కు గంటల తరబడి ఇబ్బందులు ఏర్పడ్డ విషయం తెలిసిందే, కోటిలింగాలలోవిశాలంగా స్థలం ఉన్నందున భక్తులకు అన్నిరకా ల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. కోటిలింగాల శాతవాహా హన చారిత్రక ప్రదేశంతోపాటు, కోటేశ్వర స్వామి శైవక్షేత్రం,పవిత్ర గోదావరి తీరం ఉండడం వల్ల పర్యాటకుల, భక్తుల తాకిడి అధికమౌతున్న దృష్ట్యా అన్నిర కాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.ఆలయానికి ఆదాయం పెంచే చర్యలతో పాటు,ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలయ కమిటీ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## మంథని నియోజకవర్గాన్ని

# అగ్రగామిగా నిలుపుతా

**మొదటి పేజీ తరువాయి...**
మహారాష్ట్రకు, కాలేశ్వరం దేవాలయానికి, జయశంకర్ భూపాల పల్లి జిల్లాకి, ఇతర ప్రదేశాలకు వెళ్లడానికి వీలుగా బ్రిడ్జి నిర్మాణం చేయాలని సంకల్పించి వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 203 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. దీనివల్లపలు గ్రామాలలో ప్రజలకు రవాణా పరంగా, వైద్య, విద్య పరంగా చాలా ఉపయోగపడుతుంది, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కనెక్టివిటీ పెరుగనుంది.వీటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు పలు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గ్రామాల అభివృద్ధి తమ ప్రథమ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## హుజురాబాద్ బీజేపీలో

# ఏం జరుగుతోంది?

**మొదటి పేజీ తరువాయి...**
అభ్యర్థులు సంగెం వెంకటస్వామి, బేతి సులోచన తిరుపతి రెడ్డి ఈటలను ప్రచారానికి పిలవలేదు. మరోవైపు బండి వర్గానికి చెందిన వారు ఇస్తామని చెప్పిన సహాయం కూడా చేయదని బాధిత సర్పంచ్ అభ్యర్థులు ఆరోపించారు. దీంతో తాము ఎన్నికల్లో ఓటమి చవి చూడాల్సి వచ్చిందని ఇద్దరు సర్పంచులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ.. విడుదల చేసిన వీడియోలు వైరల్గా మారడంతోపాటు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. అయితే ఈ వీడియోలో రెండురోజుల క్రితం పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రాముల కుమార్ తో పాటు మరో ముఖ్య నేత బండి సంజయ్ ముఖ్య అనుచరుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి పేరు కూడా బయటకు చెప్పడం, ఆరోపణలు తీవ్ర స్థాయిలో చేయడం, తాము కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయామని చెప్పటం, ఈటల వచ్చి ప్రచారం చేసి ఆర్థిక సహాయం చేస్తే.. కచ్చితంగా గెలిచేవాళ్ళమని చెప్పడం సంచలనం రేపుతోంది. తమ ఓటమికి పార్టీ నాయకులే కారణమని, తాము ఎంతో నష్టపోయామని, ఆర్థికంగా దెబ్బతిన్నామని, తమకు ఆత్మహత్యే శరణ్యమని సదరు సర్పంచ్ అభ్యర్థులు చెప్పడం గమనార్హం. దీనిపై బీజేపీ నేతలు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాల్సి ఉంది.

పోరు ఎంతవరకు?

ఈటల – బండి వర్గాల మధ్య పోరు హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పట్లో సమసిపోయేలా లేదు. తగ్గేదేలే.. !! అన్నట్టుగా రెండువర్గాలు కత్తులు నూరుకుంటున్నాయి. రేడు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తె భగ్గుమనే పరిస్థితి ఉంది. ఈ వివాదం ఎటుదారితీస్తుందోననే ఆందోళన క్షేత్ర స్థాయిలో నెలకొంది. ఇటు ఈటల అటు బండి వర్గాల మధ్య తాము నగిలిపోయి బలవుతున్నామని కార్యకర్తలు కొందరు వాపోతున్నట్లు తెలుస్తోంది. అంతిమంగా ఇది పార్టీకి నష్టం చేసి ఇతర పార్టీలకు లాభం చేకూరుతుందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను

# జయప్రదం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు తద్వారా భవిష్యత్తులో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కొరకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి వాలంటీర్లను నియమించాలని తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామంలో యాక్షన్ ప్లాన్ తో ఐ ఏ ఎస్, ఐ పి ఎస్ మరియు జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాల్లో ప్రతి నెల రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి నివేదికలు ఉన్నత అధికారులకు అందించాలని సూచించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూదేశంలో ప్రతి యేట వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రతిరోజు 20 మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఆస్థి నష్టం, ప్రాణ నష్టాలను నివారించాలంటే ప్రజలకు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదల వల్ల కుటుంబాలు చిన్నా-భిన్నం అవుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రమాదంలో మృతి చెందిన వారికి 1,50,000/- రూపాయలు 8 రోజుల్లోగా అందిస్తుందని, ప్రమాదంలో ఉన్నవారిని ఆసుపత్రి లో చేర్పించినట్లైతే 25000/- రూపాయలు అందిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదలకు గల కారణాలను గుర్తించాలని సూచించారు. డ్రైవర్లకు తగిన విశ్రాంతిని ఇవ్వాలని తద్వారా ప్రమాదాలను కొంతమేరకు నివారించవచ్చని తెలిపారు. నేషనల్ హైవే ల పక్కన ఉండే గ్రామాల ప్రజలు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తగా దాటాలని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులకు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పోటీలు నిర్వహించాలని సూచించారు. రహదారులపై సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి 2026 చేపట్టనున్న రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహణకు శాఖల వారిగా కార్యాచరణ తయారు చేయాల ని ఆదేశించారు.జిల్లా అధికారులు, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ ద్వారా

# యూరియా కొనుగోలు చేయడం సులభతరం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పెద్దపల్లి పట్టణం లోని జెండా రోడ్డు వద్ద మహేష్ ఫర్టిలైజర్ షాపు తనిఖీ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), డిసెంబర్-20:** యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. గత నెల రోజుల నుండి యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు. మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి యాప్ లలో టాక్సీ ఎలా బుక్ చేస్తామో , అదేవిధంగా సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్లచ్చని అన్నారు.యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు.రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియజేశారు. రైతులు ఈ యాప్ ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ. ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత శాస్త్ర మేధావి జన్మదిన వేడుకలు




**చురకలు విలేఖరి, పెగడపల్లి, డిసెంబర్ 20 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామా నుజం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ గణిత శాస్త్ర పోరం మండల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు గణిత శాస్త్ర ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ ప్రతిభ పోటీలో సుద్దపల్లి పాఠశాలకు చెందిన ఎన్. విక్కి ప్రథమ స్థానంలో, రామాపురం పాఠశాలకు చెందిన పి. లక్ష్మి, డి. అక్షిత ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ విద్యార్థులు 30/12/2025 రోజున జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని పెగడపల్లి మండల గణిత శాస్త్ర ఫోరం అధ్యక్షులు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు లింగంపల్లి లచ్చయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత శాస్త్ర ఫోరం పెగడపల్లి మండల అధ్యక్షులు లింగంపల్లి లచ్చయ్య, ఉపాధ్యక్షురాలు సుప్రియ, కోశాధికారి శ్రీనివాస్, జిల్లా పరిధిలో శ్రీనివాస్, సభ్యులు పరమేశ్వర్, సంగీత, శాంతయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే డీ ఛాంపియన్ 2025 డ్యాన్స్ కాంపిటిషన్

**-మ్యూజిక్ ఫోగ్రామ్ నిర్వాహకులు పొందుర్తి ఉమేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి శివ గార్డెన్ లో తేదీ 21 ఆదివారం ఉదయం 9 :00 గంటల నుండి సాయంత్రం 6 :00 గంటల వరకు భువన్ ఆర్ట్ అకాడమీ మ్యూజిక్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన డీ ఛాంపియన్ 2025 డ్యాన్స్ కాంపిటేషన్‌లో పాల్గొని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఫోగ్రామ్ నిర్వాహకులు పొందుర్తి ఉమేష్ పేర్కొన్నారు. డీ ఛాంపియన్ 2025 డ్యాన్స్ కాంపిటేషన్ ఫోగ్రామ్ లో ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రైవేటు కాలేజీ , డిగ్రీ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమ టాలెంటును ఫ్రూపు చేసుకోవాలని ఆయన కోరారు. కాంపిటీషన్ లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు మనీ ప్రైస్ , మెమొంటోస్, సర్టిఫికెట్ లతో షీల్డ్ ప్రముఖ సినిమా డైరెక్టర్ యాక్టర్స్ , యూట్యూబ్ స్టార్ ల చేతుల మీదుగా విజేతలకు ప్రధానం చేయబడుతుందని నిర్వాహకులు ఉమేష్ తెలిపారు,

## పేదప్రజల పొట్ట కొట్టడమే దేశభక్తా?

**-ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**




**చురకలు విలేఖరి కరీంనగర్ డిసెంబర్ 20:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, వి బి జి రాంజీ పేరుతో కొత్త చట్టం చేసిందని, దేశ పేద ప్రజల పొట్ట కొట్టడమే దేశభక్త అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రశ్నించారు. శనివారం రోజున స్థానిక గీతా భవన్ చౌరస్తాలో (వికసిత్ భారత్ రోజ్గార్ అజీవిక మిషన్ (గ్రామీణ)వివిజి రాంజీ చట్టాన్ని నిరసిస్తూ బిల్లు ప్రతులను దహనం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ, కేంద్రం తీసుకొస్తున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ 2025 పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం వామపక్షాల పోరాటంతో సాధించుకున్న చట్టమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ పేద ప్రజల పొట్టగొట్టడమే కాకుండా పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూల చట్టం తీసుకొచ్చిందని విమర్శించారు. వ్యవసాయ కూలీల పని దినాలను, వేతనాన్ని పెంచి,ఉపాధికి గ్యారెంటీ ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం, అందుకు భిన్నంగా పేర్లను మార్చి పని దినాల సంఖ్యను తగ్గించి, నిర్వహణ భారాన్ని రాష్ట్రాలపై మోపుతామనడం అన్యాయం అన్నారు. నూతన చట్టంలో నేషనల్ రూరల్ ఇంఫాస్ట్రక్చర్ స్టాక్ పేరుతో కేంద్రమే నిర్ణయించడం అంటే ఉపాధి హామీ చట్టాన్ని భవిష్యత్తులో ఎత్తివేసే కుట్రలో భాగమేనన్నారు. గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడేందుకు ప్రజలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్,ఎడ్ల రమేష్,కోనేటి నాగమణి, డి నరేష్ పటేల్, జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్,రాయికంటి శ్రీనివాస్, కాంపెల్లి అరవింద్, పుల్లెల మల్లయ్య, కనకరాజు, రాకేష్, శివ, మహేష్,పాల్గొన్నారు.

### మాజీ సర్పంచులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 20 :** కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ అధ్యక్షులు మిర్యాల్కర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు, సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మాజీ సర్పంచుల సమావేశం శనివారం జరిగింది ఇట్టి సమావేశం లో గత అసెంబ్లీ ఎన్నికల లోమాజీ సర్పంచులకు గౌరవ పెన్షన్ వర్తింప చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపెస్టో లో పెట్టి హామీ ఇవ్వడం జరిగింది కాబట్టి అట్టి ఎన్నికల లో తెలంగాణ లో వున్నా మాజీ సర్పంచులు అందరు కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలువడం అధికారం తీసుకురావడం లో ప్రధాన పాత్ర పోసించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2సంవత్సరం లు గడిసింది కాబట్టి మాజీ సర్పంచులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.

# అధికారం అనేది ఒక అలంకరణ కాదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 20 :** అధికారం అనేది ఒక అలంకరణ కాదు ఒక అవకాశం మాత్రమేనని అట్టి అవకాశాన్ని గౌరవించి పనిచేస్తే ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకుంటారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. ఇటీవల గెలుపొందిన వెంకటాపూర్ సర్పంచ్ మెడిశెట్టి పద్మ బాలయ్య పటేల్, పదిర సర్పంచ్ బోనాల మణెమ్మ పటేల్ , వార్డు సభ్యులుగా గెలుపొందిన జవ్వాజి వరలక్ష్మి సంజీవ్ పటేల్, మేడిశెట్టి ప్రభాకర్ పటేల్, ఆకుల రాంచంద్రం పటేల్, సిరిపురం ప్రమీల మహేందర్ పటేల్, ఉప్పుల ఎల్లారెడ్డి పటేల్, అడప నాగరాజు పటేల్ అడప రూప శ్రీనివాస పటేల్, లను ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య , సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి మండల శాఖ అధ్యక్షులు నంది కిషన్ జిల్లా కమిటీ ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి, మీసంరాజం లు ప్రతినిధులతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డిని, నూతనంగా ఎన్నికైన ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులను మండల సంఘం తరఫున శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల మున్నూరుకాపు సంఘం నిర్మాణాత్మకంగా బలమైన సంఘంగా ఆర్థికంగా ఎదిగిన సంఘంగా రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా ఒక స్థాయిలో నిర్మించుకున్నామని మండల కమిటీని ఆయన అభినందించారు, మున్నూరు కాపులు బలమున్న చోట రాజకీయంగా ఎదగడం ఎంతో అవసరమని ఇతర సామాజిక వర్గాల వారికి తోడ్పాటునందించాలని చేయూత నివ్వాలని అలా ఇస్తే నే ఇతర సామాజిక వర్గాలు మనకు కూడా బలము లేని చోట అవసరం ఉన్నప్పుడు తోడ్పాటును చేయూతనిస్తారని ఆయన పేర్కొన్నారు, భలంగా ఉన్న కాడ రాజకీయంగా పోటీపడాలి గెలువాలి ప్రస్తుతం పరిస్థితులు మారినాయి రాజకీయ పార్టీలలో సంఘాలలో ఉండడం కాదు అనేక అంశాలతో ముడిపడి ఉన్నాయని ఇప్పుడు గెలవాలంటే ఇటీవల నూతనంగా గెలిచిన సర్పంచులకు వార్డు సభ్యులకు అన్ని తెలుసునని ఏది గెలువాలన్న సంగ్రామం అయిందన్నారు. రాజకీయ పార్టీలు వేరైనా గ్రామాభి వృద్ధికి సంబంధించిన వరకు గత పది సంవత్సరాలు జిల్లాలో జిల్లా అధ్యక్షునిగా నిరంతరం మిత్రులను కుటుంబాలను దూరం పెట్టి అంతా బిజీ బిజీగా ఉండి జెడ్ స్పీడుతో పనిచేసి సిరిసిల్ల ప్రాంతాన్ని ప్రజలకు గుర్తుండి పోయేలా పది సంవత్సరాల ముందుకు అభివృద్ధి చేశామన్నారు, కోరుకున్న గ్రామ ప్రజలకు సేవలందిస్తామని ముందుకువచ్చి గెలుపొందిన సర్పంచులకు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ పార్టీలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత నిచ్చి పని చేస్తే ఆ నాయకులను ప్రజలే గెలిపిస్తారని నా నమ్మకమన్నారు మండల అధ్యక్షులు నంది కిషన్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి చేసిన ఆయన సేవలను గుర్తు చేశారు, ఆదాయ వ్యాయాలను సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇప్పపూల లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి మెగీ నరసయ్య , ఉపాధ్యక్షులు ఉప్పుల రవి, జవ్వాజి లింగం, పాత తులసి వడ్నాల నారాయణ, సిరిపురం రాజి రెడ్డి, వడ్నాల ఆంజనేయులు,వడ్నాల రాజు బాలయ్య, ఆకుల దేవవ్వ , బోనాల సాయి, స్వామి, భూపతి, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత






**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 20 :** రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

**డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాం..**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మణ్, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్అండ్ బీ డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, విద్య శాఖా అధికారులు, ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పాలక వర్గానికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (20):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో శనివారం న్యువిజన్ కాన్వెంట్ స్కుల్ లో నుతనంగా గెలుపోందిన సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య ,వార్డు సభ్యులు గుండ భవ్యశ్రీ, గోపు రాజేంధర్,బక్కీ శ్రీనివాస్, గోడిసెల రమ్య,బెల్లాల లౌక్య, సిలివేరి మహేష్, పుప్పాల సరళ ,పట్నం పోశ, దాసరి పద్మ, చిట్యాల రాజ్ కుమార్ , దోనికేనా రాజేష్ లను కర్సపాడెంట్ గుమ్మల తిరుపతి ,ఉపాధ్యాయ బృందం శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## తిమ్మాపూర్ సర్పంచ్ బస శ్రావణ్ ఔదర్యం

### - ఐదు సంవత్సరాల గౌరవ వేతనాన్ని పాఠశాలకు వితరణ



**- చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (20):** విధ్యర్దులకు చదువు ను అందిచాలనే నేపథ్యంలో తనకు వచ్చే గౌవరవేతనాన్ని పాఠశాల కు అందించి విధ్యర్దుల భవిష్యత్ కోసం విధ్యవాలంటరి లకు వేతనం అందించి ఔదర్యం చాటుకున్నాడు.యువ సర్పంచ్ వివరాల్లోకి వెల్లితే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన బాస శ్రవణ్ తనకు వచ్చె నెల వేతనం ను గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న విషయం తెలుసుకొని ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించి వారికి తనకు ప్రతి నెలా వచ్చే గౌరవ వేతనం రుపాయలు 6500 పాటు తన సొంత డబ్బులు 3500 రూపాయలు కలుపుకొని మొత్తం పదివేల రూపాయలను తన పదవీకాలం ఉన్న ఐదు సంవత్సరాలు ఇద్దరు విద్యా వాలంటీర్లకు జీతభత్యాలుగా ఇవ్వనున్నట్లు శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ బాస శ్రావణ్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రావణ్ ఔదర్యం ను పలువురు అభినందించారు.

## ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష ఆకస్మిక తనిఖీలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 20 :** కోరుట్ల, కథలాపూర్ ప్రాంతంలో హొటళ్లు, బేకరీలు, పాన్ షాప్‌లపై జిల్లా ఆహార కల్తీ నియంత్రణ అధికారి అనూష శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హొటళ్లలో ఆహార నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను సవివరంగా పరిశీలించారు.తనిఖీల్లో భాగంగా పట్టణంలోని ఒక హొటల్‌లో తీవ్రమైన లోపాలు గుర్తించడంతో ఆ హొటల్‌ను సీజ్ చేశారు. అలాగే పాన్ షాప్‌లలో తనిఖీలు చేపట్టి గుట్కా, అంబర్ వంటి నిషేధిత పదార్థాలకు సంబంధించిన ముడి సరుకులను స్వాధీనం చేసుకుని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు.అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేస్తున్నట్లు గుర్తించిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ల్యాబ్‌కు పంపిన ఆహార ముడి సరుకుల్లో నాణ్యత లోపాలు నిర్ధారణ అయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో గణిత ప్రతిభ పరీక్ష



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (20):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లో శనివారం మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష (ట్యాలెంట్ టెష్టు) జడ్పీహెచ్ఎస్ ఇబ్రహీంపట్నంలో నిర్వహించడం జరిగింది. ఇందులో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాల ల విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థానం ఏ.శ్రీరామ్ జెడ్పిహెచ్ఎస్ వేములకుర్తి రెండవ స్థానం డి.తేజ జెడ్ పి హెచ్ ఎస్ ఎర్ధండి, మూడవ స్థానం బి.శ్రీదర్శి జెడ్పిహెచ్ఎస్ ఎర్దండి విద్యార్థులు కైవసం చేసుకున్నారు. విధ్యర్దులను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బండారి మధు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజన్న సీనియర్ ఉపాధ్యాయులు చిన్నయ్య టిఎంఎఫ్ మండల అధ్యక్షులు కె వి రత్నం , ప్రధాన కార్యదర్శి సుమతి, మండల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయ భూములు అంజన్నకే చెందాలి



జగిత్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆలయం భూములు ఆంజనేయస్వామికే చెందాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, జగిత్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్ లు అన్నారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ రెడ్డి, పద్మాకర్ లు మాట్లాడుతూ గత కొంత కాలంగా ఫారెస్ట్ అధికారులు దేవాలయ భూములనీ మార్కింగ్ చేశారని, ఆలయ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ దేవాలయం ఈవో అనుమతి లేకుండా భూములు చుట్టూ మార్కింగ్ చేశారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. శనివారం యాగండ్ల లక్ష్మీనారాయణ, ముదిగంటి రాజారెడ్డి, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ లు కొండగట్టు ఆంజనేస్వామి ఆలయం ముందు ఆలయ భూములను రక్షించాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టగా కరీంనగర్ నుండి రాధాకృష్ణ రెడ్డి హాజరయ్యారు. ఆ భూములన్ని దేవాలయానికి చెందాలని, అదేవిధంగా కొండ చుట్టూ గిరి ప్రదర్శన చేసే భక్తులపై కొంతమంది హేళన చేయడం క్షమించరానిదన్నారు.హిందువులను హేళన చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ రెడ్డి అధికారులను కోరారు. అనుమతి లేకుండా హద్దులు పెట్టినటువంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఏవైతే ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేసిన భూములు దేవాలయాలకు చెందే విధంగా చూడాలన్నారు.అలా చేయకపోతే ఈ దీక్షను రాష్ట్రవ్యాప్తంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల ఆధ్వర్యంలో పెన్షన్ పక్షోత్సవాలు



**జగిత్యాల డిసెంబర్ 20:** తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ పక్షోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం,క్రీడా పోటీలు నిర్వహించారు.అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 17 జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా జనవరి 2 వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వెలముల ప్రకాశ్ రావ్,ఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ్ రావు,కట్ట గంగాధర్, ఎమ్.డి.ఇక్బాల్, బి.రాజేశ్వర్, సయ్యద్ యూసుఫ్,కరుణ, విజయలక్ష్మి, పబ్బా శివానందం,వొజ్జల బుచ్చిరెడ్డి,సౌడాల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన అయ్యప్ప స్వాములు



**ఛురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (20):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి లో శబరి సన్నిధానం లో నూతన సర్పంచులుగా గెలుపోందిన ఇబ్రహింపట్నం మండలం అమ్మకపేట,తిమ్మపుర్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, బాస శ్రావన్ లను శనివారం శబరి అయ్యప్ప స్వాముల బృందం శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడ్ల గౌతం, బోడ్ల ఆనంద్, నాని, ఆరిగెల శేఖర్, బోడ్ల నరేష్, రజినీకాంత్, మాధవరెడ్డి, సంతోష్ ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## యునియన్ 1104 అధ్వర్యంలో విద్యుత్ శాఖ డిఈకి సన్మాణం



**జగిత్యాల చురకలు :** సర్కిల్ సర్వసభ్య సమావేశము-2025 జరిగింది శనివారం మెట్ పల్లి పటణం లోని విధ్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం లో డిఈ మధుసూదన్ ను 1104 యూనియన్ సభ్యులు కలిసి శాలువలతో ఘనంగా సన్మానించారు. డివిజన్ లో నూతనంగా 1104 కార్యవర్గ ను ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులును పరిచయం చేసుకున్నారు.ఈకార్యక్రమంలో జగిత్యాల సర్కిల్ సెక్రటరీ ఎండి అజీజ్ హైమద్ ,జగిత్యాల సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎం లక్ష్మణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ రవీందర్ , సెక్రెటరీ ఎల్ సురేష్ ,అడిషనల్ సెక్రటరీ వేణుగోపాల్, అడ్వైజర్ వేణుగోపాల్ రావు, నూతనంగా గెలుపొందిన డివిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ కార్యాలయం ముందు సర్పంచ్‌అభ్యర్థి మద్దతుదారుల ఆందోళన



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 20.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ లో అవకతవకలు జరిగాయని, ఎన్నిక రద్దుచేసి తిరిగి రీపోలింగ్ జరిపించి తనకున్యాయంచేయా లని ఓటమి పాలైన సర్పంచ్ అభ్యర్థి జక్కుల మమత తన మద్దతు దారులతో పెద్దఎత్తున శనివారం వెల్గటూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. కౌంటింగ్ హాలో తమ ప్రత్యర్థి అభ్యర్థికి చెందిన కొంతమంది వ్యక్తులకు ఎన్నికల అధికారులు సహకరించి గెలుపు ఓటములను తారుమారుచేశార నిఆరోపించారు. కౌంటింగ్ హాల్లో తమను భయ భ్రాంతులకు గురి చేసి తమ ఎజెంట్లతో సంతకాలు తీసుకొని హాల్లో నుండి వెళ్లగొట్ట గా రీకౌంటిగ్ చేయాలని కోరిన ప్పటికి నిరాకరిస్తూ తమ ప్రత్యర్థి అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటిం చడం తో ఆందోళన చేపట్టిన తమపై పోలీ సులచే లాఠీ చార్జ్ చేపించడంతోపాటు కేసులు నమోదు చేశారని, రీకౌంటింగ్ చేయాలని కోరినప్పటికి వినకుం డా తమ ప్రత్యర్థి అభ్యర్తికిఎన్నిక లఅధికారులు సహక రించడంతో పలుసుమానాలువ్యక్తమౌతన్నా యని, వెంటనే ఈ ఎన్నికను రద్దు చేసి రీపోలింగ్ జరిపించాల ని, తమపై పోలీసులు పెట్టిన కేసులు ఎత్తివేయా యాలని, ముఖ్యంగా గెలుపొందిన అభ్యర్థి గంగుల మంగ ప్రమాణ స్వీకారం నిలుపుదల చేయాలని, లేనిచో ప్రమాణస్వీకారాన్ని తామే అడ్డు కుంటామని హెచ్చరించారు. పెద్ద ఎత్తున జనంతో తరలివచ్చి వెల్గ టూర్ ఎంపీపీ కార్యాలయం ముందు ఆదోళనచేస్తూ తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఎంపీడీఓ కు ఎన్నికల కౌంటింగ్ హాల్లో జరిగిన అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పైడిపల్లి ఎన్నికల కౌంటింగ్ లో అవకతవకలు జరిగాయని ఆదోళన చేపట్టగా పోలీసులుగాలిలోకికాల్పులు, జరివి లాటిచార్జీచేయడం, ఆందోళ నకారులు రాళ్లురువ్వడంతో పోలీసులకు గాయాలకు, వాహనాలు ద్వసం అయిన విషయం తెలిసిందే,శనివారం ఎంపీపీ కార్యాలయం ముందు ఆందోళనతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గణిత ప్రతిభ పాటవ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20.** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు తెలంగాణ గణిత ఫోరం పెద్దపల్లి జిల్లా విభాగం వారి సూచనల మేరకు శనివారం రోజున నిర్వహించిన మండల స్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీ పరీక్షల్లో ప్రతిభజయించారు. మండలంలోని ప్రభుత్వ యజమాన్య పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు చొప్పున ఈ పోటీలను కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. ఈ ప్రతిభా పాటల పోటీలో ప్రథమ స్థానం వి శ్రీహిత జిల్లా పరిషత్ పాఠశాల (జూలపల్లి) ద్వితీయ స్థానం డి అక్షయ జిల్లా పరిషత్ పాఠశాల (కమాన్ పూర్) తృతీయ స్థానంలో సిహెచ్ వైష్ణవి (కమాన్ పూర్) ఈ విద్యార్థులు జిల్లా స్థాయి గణిత ప్రతిభ పాట పోటీకి కమాన్పూర్ మండలం నుండి ఎంపికయ్యారని మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలను మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం మండల బాధ్యులు వి మల్లేశ్వరరావు, చొక్కా రావు, శ్రీహరి గంగారాం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి రాజేశ్వరరావు, మరియు ఉపాధ్యాయులు సతీష్ ,రజిత కుమారి, శంకర్ ,రేణుక, స్రవంతి పాల్గొన్నారు.

## గుండారంలో వైద్య విద్యార్థుల సందర్శన

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20.** కమాన్ పూర్ మండలం గుం డారం గ్రామంలో రామగుండం సిమ్స్ విద్యా విద్యార్థులు శనివారం పర్యటించారు. రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2024(రెండవ సంవత్సరపు) బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారము కుటుంబ దత్తత కార్యక్రమం ( ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం) కమాన్ పూర్ మండలం లోని గుండారం గ్రామం యందు చేపట్టడం జరిగింది. క్షేత్ర స్థాయి పర్యటనలో బాగంగా ఆరోగ్య ఉప కేంద్రంలోని గుండారం గ్రామ కుటుంబాలను సందర్శించడం జరిగినది.

## పాక్స్ ప్రత్యేకాధికారిగా శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20. :** కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రత్యేక అధికారిగా మోరే శ్రీనివాసులు నియమిస్తూ రాష్ట్ర సహకార సంఘ కమిషనర్ ఉత్తర్వులను జారీ చేశారు. కార్యవర్గాన్ని గతంలో రెండు మార్లు పొడగించడం జరిగింది. వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యవర్గం ను శుక్రవారం రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రత్యేక అధికారులను నియమించారు. పెద్దపల్లి జిల్లా కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ గా జిల్లా కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో పనిచేస్తున్న మోరే శ్రీనివాస్ కు బాధ్యతలు అప్పగించారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## బసంత్ నగర్ సర్పంచ్‌కు సన్మానం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20.:** పాలకుర్తి మండలంలో గల బసంత్ నగర్ సర్పంచ్ పరుష వేన శ్రీనివాసు ను శనివారం ఘనంగా సన్మానించుకున్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నూతనంగా గెలిచినా సర్పంచ్ లను ఆల్ట్రాటెక్ మేనేజ్మెంట్ సన్మానం చేసింది. బసంత్ నగర్ సర్పంచ్ పర్శ వేని శ్రీనివాస్ ని మరియు రానాపూర్ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ ని మరియు బసంత్ నగర్ ఉపసర్పంచ్ అట్ల శ్రీనివాస్ లను ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి మరియు హెచ్ ఆర్ మరియు ఐఆర్ పార్థ సారథి %d% సదానందం సన్మానం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగ నాయకులు పర్మినెంట్ యూనియన్ ప్రెసిడెంట్ %d% మాజీ సింగల్ విండో చైర్మన్ ˎయ్యపు మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో సెక్యూరిటీ డిపార్ట్మెంట్ రవీందర్ రెడ్డి మరియు వెంకట్ స్వామి,క్లబ్ సెక్రటరీ పోతుల ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువనేత ఎక్స్ ట్వీట్ పై స్పందించిన ఆర్టీసీ

**చర్లపల్లి సందర్శించి, బస్సులు ఆపాలని ఆదేశించిన : డిఎం కే.కల్పన**



**ఎండపల్లి:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగా ఆర్టీసీ బస్సులు ఆపడం లేదు అనే దానిపై గ్రామస్థులు ఆందోళ వ్యక్తం చేయగా.. అదే గ్రామానికి చెందిన యువనేత, జర్నలిస్ట్ మహ్మద్ రియాజ్ సంబంధిత జగిత్యాల డిపో మేనేజర్ తోపాటు సోషల్ మీడియా ' ఎక్స్' వేదికగా ఏ%ు+ూ=ుజ% ట్యాగ్ చేసి సమస్యను విన్నవించారు. దీనిపై స్పందించిన జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కే.కల్పన శనివారం చర్లపల్లి గ్రామంలో సందర్శించి పాత బస్ స్టాండ్ వద్ద ఎప్పటిలా బస్సులు ఆపాలని సంబంధిత ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడంతో మహిళలు అధికంగా బస్సులను ఆశ్రయించడంతో విశేష స్పందన ఉందని, ప్రయాణికులు సహనం వహించాలన్నారు. గ్రామంలో రిక్వెస్ట్ బస్ స్టాప్ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. స్పందించిన ఆర్టీసీ అధికారులకు, చొరవ చూపిన రియాజ్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## గణిత ప్రతిభ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 20.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల స్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షల్లో పైడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన మహమ్మద్ దౌలత్ ఖాన్, ప్రథమ స్థానం, సాయిగణేష్,ద్వితీయ స్థానం, వెల్గటూర్ ఉన్నత పాఠశాలకు చెందిన కౌశిక్ తృతీయ స్థానం సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు డిసెంబర్ 30 తేదీ న జిల్లా స్థాయి జగిత్యాలలో జరిగే ప్రతిభ పాఠవ పరీక్షలో మండలం తరపున పాల్గొన నున్నారు. ఈ పరీక్ష నిర్వహణ లో మండలానికి చెందిన గణిత ఉపాధ్యాయులు , వెల్గటూర్ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం నందయ్య పాల్గొన్నారు. వీరితో పాటు, పైడిపల్లి ఎచ్ ఎం మల్లయ్య,పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిభ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.

## షార్ట్ ఫిలిం అసోసియేషన్ అధ్యక్షునిగా కుమార్ పటేల్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20:** పెద్దపల్లి జిల్లా షార్ట్ మూవీ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాపల్లి కుమార్ పటేల్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గోదావరిఖని కోదండ రామాలయం లో జరిగిన సమావేశం లో పెద్దపల్లి జిల్లా "షార్ట్ మూవీస్ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. దీనికి అధ్యక్షులుగా రాపెల్లి కుమార్ పటేల్. ప్రధాన కార్యదర్శిగా పురేళ్ళ గురుమూర్తి. కోశాధికారీగా. తుమ్ పద్మ ని ఏకగ్రీవంగా అందరి సమక్షం లో కళాకారులూ ఎన్నుకున్నారు. రేపటి నుండి వారి కార్యకలాపాలు మొదలు పెట్టి కళాకారుల అభ్యున్నతి కి తొడపడుతామణి. ఎన్నుకున్న కార్యవర్గం ప్రమాణం చేసారు.

# మాతా శిశు హాస్పిటల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20:** పెద్దపల్లి మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఏసుక్రీస్తు ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వ మానవాళి పాప పరిహారం కోసం తనకు తాను తగ్గించుకొని సిలువలో మరణం పొంది




మూడు దినముల తర్వాత సజీవుడుగా లేచాడని డాక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. అంతేకాకుండా స్వేచ్ఛ, సమానత్వం, ప్రేమ, కరుణ, దయా,జాలి కలిగి ఉండాలని ఏసుక్రీస్తు తన శిష్యులతో బోధించారని అదేవిధంగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని ఏసుక్రీస్తు పేర్కొన్నారని, అంతేకాకుండా భారత దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలు సైతం ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటారని డాక్టర్ కే శ్రీధర్ పేర్కొన్నారు.

# నరసయ్యది హత్యా ! సహజ మరణమా ?

**శవాన్ని పోస్టుమార్టంకు,, భార్యను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరుపుతున్న పోలీసులు**

**పొలం పనులకు వెళ్లి ఇంటికి వచ్చి నిద్రలో చనిపోయినట్లు ప్రచారం**

**రాజన్నపేటలో ఘటన**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 20 :** ఓ మహిళ తన భర్త ను మరోకరి సహాయంతో హతమార్చి అనుమానం రాకుండా సాధారణ మృతి గా నమ్మించి శవాన్ని దహనం చేసేందుకు పాడే పై తీసుకెళ్తుండగా స్థానికులు ఎల్లారెడ్డిపేట పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హూటాహూటిన అక్కడికి చేరుకుని మార్గమధ్యంలో పాడే ను ఆపి పై నుండి శవాన్ని కిందికి దింపి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోస్టుమార్టం





చేయడానికి మార్చారికి తరలించి ఘటన రాజన్నపేటలో కలకలం రేపింది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన ఏర్పుల నరసయ్య (58) బ్రతుకు దెరువు కోసం గత కొన్నేళ్ళుగా గల్ఫ్ లో ఉంటాడు రెండు సంవత్సరాలకోసారి స్వగ్రామానికి వచ్చి వెళుతుంటాడు నవంబర్ 26వ తేదీన రాజన్న పేటకు వచ్చి నరసయ్య తన పెద్ద కుమారుని వివాహం జరిపించాడు. శుక్రవారం తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి పొలం పనులు చూసుకొని ఇంటికి తిరిగి రాగా ఒంటరిగా ఇంటి వద్ద ఉన్న తన భార్య వజ్రవ్వ తో మరొక వ్యక్తి కలిసి ఉండడంతో నరసయ్య కు అతని భార్య వజ్రవ్వకు తీవ్ర స్థాయిలో గోడవ జరిగిందని ఇరువురు కలిసి నర్సయ్య ను తాడు తో ఉరిపోసి చంపి అనుమానం రాకుండా హార్ట్ స్ట్రోక్ తో తన భర్త చనిపోయినట్లు గ్రామస్తులను కులస్తులను కుటుంబ సభ్యులను నమ్మించి శనివారం మధ్యాహ్నం వరకు దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేసిందని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. పెద్ద కుమారుడు మధు కూతురు మౌనిక చిన్న కుమారుడు యోగి లు శుక్రవారం రాత్రికి ఇంటికి చేరుకున్నారు కాగా శవాన్ని డప్పు చప్పుల మధ్య పాడేపై స్థానిక స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించడానికి తీసుకెళ్తుండగా నరసయ్య మెడ నల్లగా ఉండడంతో అక్కడున్నవారు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే ఘటన స్థలానికి ఎల్లారెడ్డిపేట పోలీసులు హూటా హూటిన చేరుకొని డెడ్ బాడీని మార్గమధ్యలో కిందికి దించి సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలోని పోస్మార్టంకు తరలించి మార్చారిలో భద్రపరిచి, నరసయ్య భార్య వజ్రవ్వను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. హత్యనా సాధారణ మరణమా అనేది పోలీసుల విచారణలో తేలనుంది. పాడెను కాట్నం లో పెట్టి దాహానం చేసిన కులస్తులు నరసయ్య శవాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలోని పోస్టుమార్టం గదిలో భద్రపరిచి అతని భార్య వజ్రవ్వ ను పోలీసులు అదుపులో కి తీసుకొని విచారణ జరుపుతుండడంతో కులస్తులు పాడేలో ఒక ప్రాణంతో ఉన్న కోడిని డప్పు చప్పుల్లతో స్మశాన వాటికకు తీసుకొని వెళ్లి కాట్నంలో పెట్టి దహానం చేశారు ఈ ఘటన సంచలనం అయింది.

# నేత్రదాతకు సంతాప సభ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20.** రామగిరి మండలం కల్వచర్లలో నేత్రదాత కు సంతాప సభ నిర్వహించారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో కీర్తిశేషులు గుండ చంద్రమౌళి సదాశయ ఫౌండేషన్ మరియు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారి నేత్రాలను దానం చేసి నా సందర్భంగా 12వ రోజు సంతాప సభ కార్యక్రమంలో చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలనివారి కుటుంబ సభ్యులకు మను ధైర్యం కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సన్మాన పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి గారు లైన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి లయన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి మెంబర్ నూక రమేష్ వారి కుటుంబ సభ్యులు గుండా శ్రీధర్ వారి భార్య భారత మ్మ కూతురు అల్లుడు కోడలు మనుమలు మనమరాలు వారి కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో

## పాలకవర్గ ఇన్చార్జిగా షఫీయొద్దీన్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 20 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎల్లారెడ్డిపేట తిమ్మాపూర్ అల్మాస్పూర్ సింగిల్ విండోలకు కోఆపరేటివ్ సొసైటీ సీనియర్ ఇన్స్పెక్టర్ షఫీ ఉద్దీన్ నియమితులయ్యారు అదేవిధంగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి పోతుగల్ ముస్తాబాద్ సింగిల్ విండో లకు కోపరేటివ్ సొసైటీ సీనియర్ ఇన్స్పెక్టర్ రాములు నియమితులయ్యారు.

## కార్మిక గనుల శాఖ వివేక్ వెంకటస్వామికి సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20.:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలపడం జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో తన నియోజకవర్గంలో అత్యధిక సర్పంచులను గెలుపొందడం అదేవిధంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇన్చార్జిగా ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ గెలుపు కోసం కృషిచేసిన కార్మిక, గనుల శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి కి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో , (ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు తో పాటు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ , రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బి రాజయ్య , జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ , పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ బాల అంకుష్ , మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ ఆసంపల్లి శ్రీనివాస్ అంతర్గామ మండల అధ్యక్షులు శ్రీ ఇండి బిల్లీ రవీందర్ తదితరులు ఉన్నారు,

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్లకు కలెక్టర్ సన్మానం

### -కలెక్టర్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20.:** పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో గత మూడు నెలల పాటు అంకితభావంతో వాలంటీర్లుగా సేవలందించిన కే.స్వాతి, డి.సుజాత,జి.సరోజన,కె.రాజేంద్ర ప్రసాద్ లను శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శాలువా కప్పి సన్మానించారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పనిచేసిన ఈ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వైద్య ఆరోగ్యశాఖ తరఫున అనుభవ ధృవీకరణ పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యాదవ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపయోగపడే విధంగా మరిన్ని వినూత్న కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగాలని, సామాజిక సేవలో ట్రస్ట్ భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. సామాజిక సేవకు అంకితమైన ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ,ట్రస్ట్ యొక్క భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్పూర్‌లో ఈ నెల 26న అయ్యప్ప స్వామి మండల మహా పడిపూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 20 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న మండల మహా పడిపూజ కార్యక్రమానికి సంబంధించిన పత్రికను గురుస్వామి శ్రీనివాస్ తో పాటు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అల్మాస్పూర్ సర్పంచ్ వెంకటరెడ్డి, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనగందుల నర్సింలు, నారాయణపూర్ సర్పంచ్ దొమ్మట నర్సయ్య, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బండాలింగంపల్లి సర్పంచ్ బాలరాజ్ నర్సాగౌడ్,రాజన్నపేట సర్పంచ్ బాపురెడ్డి, కిస్తునాయక్ తండ సర్పంచ్ సురేష్, అలాగే రాదరపు సత్యం నందికిషన్, అశోకచారి, ఇంద్రారెడ్డి, బాలయ్య, మోహనరెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని ఈ పత్రికా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మహా పడిపూజను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన శ్రీనివాస్



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 20:** వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తాను కనపర్తి గ్రామ సర్పంచ్ గా బీజేపీ బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేశానని, నాకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి,వీణవంక మండల అధ్యక్షుడు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామానికి ఈటల రాజేందర్ వస్తె పలితం వేరేలా వుండేదని,ఈటల రాజేందర్ ప్రచారానికి వస్తె నీకు పార్టీ నుండి ఎలాంటి సహకారం వుండదని,నీవు ఈటల రాజేందర్ ప్రోగ్రాం క్యాన్సల్ చేసుకుంటే నీకు కర్చు మొత్తం పెట్టుకుంటామని,నీకు అన్నివిధాల అండగా ఉంటామని చెప్పిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి,మండల అధ్యక్షుడు నరేష్ లు చివరకు తనను మోసం చేశారని అవేదన వ్యక్తం చేశారు.

# వంద శాతం వసూలు చేస్తాం.. కోటి నజరానా కొట్టేస్తాం

**చురకలు ప్రతినిధి - హుజురాబాద్:** హుజురాబాద్ మున్సిపాలిటీలో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. ఆర్థిక సంవత్సరం మరో మూడు నెలల్లో ముగుస్తున్న తరుణంలో వంద శాతం పన్నుల వసూళ్లకు అధికారులు, సిబ్బంది నడుం బిగించారు. గత ఏడాది వందశాతం పన్నులు వసూలు చేసినందుకు గానూ కోటి రూపాయలు పదిహేనో ఆర్థిక సంఘం నుండి గ్రాంటు గా వచ్చాయి. ఐతే.. మరో సారి కూడా ఈ లక్ష్యాన్ని ఛేదించి మరోసారి కోటి నజరానా సాధించాలని మున్సిపాలిటీ భావిస్తోంది. ఇందుకు గాను సిబ్బంది ప్రయత్నాలు ముమ్మరం చేసారు. మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతినిత్యం పట్టణంలో బకాయిదారుల వద్దకు తిరుగుతూ.. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.






**బకాయి మరో రూ. 47 లక్షలు**

హుజురాబాద్ పట్టణంలో 9038 ఇళ్ల నుండి రూ.2.82 కోట్ల ఆస్తిపన్ను వసూలు లక్ష్యం కాగా ఇప్పటికే 7579 యజమానుల నుండి రూ. 2.35 కోట్లు వసూళ్లు మున్సిపాలిటీ పూర్తి చేసింది. మిగిలిన 1459 యూనిట్ల నుండి మరో రూ. 47 లక్షలు బకాయిలుగా ఉన్నాయి. ఇది కూడా వసూలు చేస్తే కేంద్రం ఇచ్చే పదిహేనో ఆర్థిక సంఘం నిధులు వస్తాయి. గతంలో రూ. కోటి కేంద్ర గ్రాంట్ వందశాతం పన్నుల వసూళ్లకు రాగా దాంతో ప్రధాన రహదారుల్లో డ్రైనేజి పునరుద్ధరణ పనులు చేస్తున్నారు. పట్టణంలో బకాయిదారులు ఈ విషయాన్ని గుర్తించి వంద పన్నులు చెల్లించి సహకరిస్తే.. మరోసారి కోటి రూపాయల నిధులు వస్తాయని దాంతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని అయన కోరారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ - బీజేపీ కుమ్మక్కు

**-నాకు రాజకీయ భిక్ష పెట్టింది.. హుజురాబాదే**
**-ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా**
**-కొత్త సర్పంచులకు అభినందనలు**
**-హుజురాబాద్ కే 80 శాతం నిధులు ఇస్తా**
**-ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన బల్మూరు**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్:** హుజురాబాద్ నియోజకవర్గంలో మొన్నటి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటయ్యాయని, కుమ్మక్కయ్యాయని, తమ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు కుట్ర చేసారని, కానీ కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసి హుజురాబాద్ మండలంలో అత్యధిక స్థానాలు గెలుచుకోవడంతో పాటు నియోజకవర్గంలో 30కి పైగా సీట్లు గెలుచుకుందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలో అయన పర్యటించారు. ఇక్కడికి వచ్చిన ఆయనకు కాంగ్రెస్ నేతలు గుడిపాటి జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అయన విలేకరులతో మాట్లాడుతూ.. "హుజురాబాద్ గడ్డ నాకు రాజకీయ భిక్ష పెట్టింది.. నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది.. ఇక్కడి ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటా.." అని అయన ఉద్వేగంగా అన్నారు. తనకు ఎమ్మెల్సీగా వచ్చే 80 శాతం అభివృద్ధి నిధులను ఇక్కడే ఖర్చు చేస్తానని, ఇక్కడి ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని స్పష్టం చేసారు. కొత్త సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషిచేయాలని, ఇతర పార్టీల నుండి గెలిచినవారు కూడా అభివృద్ధి కోసం కలిసి రావాలని అయన పిలుపునిచ్చారు. కొత్త సర్పంచులకు వార్డు సభ్యులకు అయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఒక మనిషిని ఇక్కడ నియమించి లబ్దిదారులకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, సిఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీలు అందిస్తానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధిపై బి ఆర్ ఎస్, బీజేపీ నేతలకు చిత్తశుద్ధి లేదని, తమ స్వార్ధ రాజకీయాలకోసం పనిచేస్తున్నారని బల్మూరి వెంకట్ మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వానికి వివక్ష లేదని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఇచ్చామని, రుణమాఫీ చేశామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# కరీంనగర్ టౌన్ పోలీసుల ఘనత: CEIR పోర్టల్ ద్వారా 60 మొబైల్ ఫోన్ల రికవరీ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 20:** సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, గల్లంతైన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను వెలికితీయడంలో కరీంనగర్ టౌన్ డివిజన్ పోలీసులు విశేష విజయాన్ని సాధించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు, టౌన్ ఏసీపీ గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేస్తున్న ప్రత్యేక బృందాలు పోర్టల్ ద్వారా తాజాగా 60 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నాయి. వీటి అంచనా విలువ సుమారు రూ. 10 లక్షలు.కరీంనగర్‌టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలు నిరంతరం నిఘా ఉంచి, టెక్నికల్ అనాలిసిస్ ద్వారా ఈ ఫోన్లను గుర్తించాయి.?బాధితులకు అప్పగింత: రికవరీ చేసిన ఫోన్ల యజమానులను పిలిపించి, తగిన ఆధారాలను పరిశీలించిన అనంతరం వారికి మొబైల్ ఫోన్లను అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ టౌన్ ఏసీపీ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.ఫిర్యాదుతో పాటు స్వయంగా లేదా పోలీసుల సాయంతో పోర్టల్‌లో మొబైల్ వివరాలను నమోదు చేయాలి. దీనివల్ల ఫోన్ దుర్వినియోగం కాకుండా బ్లాక్ చేయడంతో పాటు, తిరిగి రికవరీ చేసే అవకాశం పెరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ఆస్తులను కాపాడటంలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# చితికిపోతున్న చిన్నారి కలలు!!

## మైనర్ల గర్భధారణ - సామాజిక అంధకారానికి నిలువుటద్దం!

దక్షిణ భారతదేశం అక్షరాస్యతలోనూ, ఐటీ రంగంలోనూ అగ్రగామిగా దూసుకుపోతున్న తరుణంలో, టీనేజ్ ప్రెగ్నెన్సీ లేదా కౌమార గర్భధారణ అనే చేదు నిజం మన పురోగతిని తీవ్రంగా ప్రశ్నిస్తోంది. కర్ణాటకలో గత మూడేళ్లలో ఏకంగా 2,320 మంది మైనర్ బాలికలు గర్భవతులు కావడం, అందులో ఈ ఏడాది అక్టోబర్ నాటికే 749 కేసులు నమోదు కావడం కేవలం గణాంకాలు మాత్రమే కాదు, అవి వేల సంఖ్యలో బాలికల భవిష్యత్తు చిధ్రమైపోతుందనడానికి సజీవ సాక్ష్యాలు. ఇది కేవలం కర్ణాటకకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా ఈ పరిస్థితి ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ అనూహ్య పెరుగుదల వెనుక ఉన్న సామాజిక కారణాలు, సాంకేతికత దుర్వినియోగం మరియు విద్యా వ్యవస్థలోని లోపాలను నిశితంగా పరిశీలిస్తే భయానక వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.

డిజిటల్ మాయాజాలం మరియు ఆకర్షణల సుడిగుండం

ప్రస్తుత ఆధునిక యుగంలో స్మార్ట్‌ఫోన్ మరియు ఇంటర్నెట్ లభ్యత ప్రతి ఒక్కరి అరచేతిలోకి చేరింది. అయితే సరైన అవగాహన లేని మైనర్ల చేతిలో ఇది ఒక వినాశకర ఆయుధంగా మారుతోంది. సోషల్ మీడియాలో నిరంతరం ప్రసారమయ్యే అసభ్యకరమైన రీల్స్, లైంగిక ప్రేరేపిత వెబ్ సిరీస్‌లు మరియు సినిమాల ప్రభావంతో తెలియని వయసులో బాలికలు శారీరక ఆకర్షణలకు లోనవుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుంటున్న అకతాయి యువకులు మరియు మోసగాళ్లు ప్రేమ పేరుతో మైనర్లకు వల వేసి ట్రాప్ చేస్తున్నారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు, చట్టం ప్రకారం మైనర్ల అంగీకారానికి విలువ లేదని తెలియని అమాయకత్వం వారి జీవితాలను బలి తీసుకుంటున్నాయి. పరస్పర అంగీకారం అనే ముసుగులో జరుగుతున్న ఈ లైంగిక చర్యలు చివరకు ఆ బాలికలు కౌమార దశలోనే మాతృత్వాన్ని భరించాల్సిన దుస్థితికి దారితీస్తున్నాయి. డిజిటల్ యుగంలో ఆకర్షణలకు లోనవుతున్న మైనర్లను రక్షించడంలో అటు తల్లిదండ్రులు, ఇటు సమాజం ఘోరంగా విఫలమవుతున్నాయి.

**వ్యవస్థల నిర్లక్ష్యం మరియు హాస్టల్ బాత్రూమ్‌లలో ప్రసవాలు**

ఇటీవల కర్ణాటకలోని యాదగిరి, శివమొగ్గ జిల్లాల్లో జరిగిన సంఘటనలు సభ్య సమాజాన్ని ఉలిక్కిపడేలా చేశాయి. ఒక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలిక హాస్టల్ బాత్రూమ్‌లో బిడ్డకు జన్మనివ్వడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలిచింది. తొమ్మిది నెలల పాటు గర్భంతో ఉన్న బాలిక శరీరంలో వచ్చే మార్పులను గానీ, ఆమె ఎదుర్కొంటున్న మానసిక క్షోభను గానీ వార్డెన్లు లేదా ఉపాధ్యాయులు గుర్తించలేకపోవడం వ్యవస్థాగత వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ఇది కేవలం పర్యవేక్షణ లోపాన్ని మాత్రమే కాకుండా, బాలికలకు తమ సొంత ఆరోగ్యం మరియు రక్షణపై ఉన్న అవగాహన రాహిత్యాన్ని కూడా సూచిస్తోంది. లైంగిక విద్యను మన సమాజంలో ఇప్పటికీ ఒక నిషిద్ధ అంశంగా భావించడం వల్ల, ఆపదలో ఉన్న బాలికలు తమ సమస్యను ఎవరికీ చెప్పుకోలేక మౌనంగా ఉండిపోతున్నారు. ఈ మౌనమే చివరకు ప్రాణాపాయ స్థితిలో రహస్య ప్రసవాలకు దారితీస్తోంది.

**ఆరోగ్య విపత్తు మరియు శిశు మరణాల ముప్పు**

టీనేజ్ ప్రెగ్నెన్సీ అనేది కేవలం ఒక సామాజిక కళంకం మాత్రమే కాదు, ఇది అత్యంత తీవ్రమైన ఆరోగ్య సంక్షోభం కూడా. మైనర్ల శరీరం ప్రసవానికి అవసరమైన పూర్తిస్థాయి ఎదుగుదలను కలిగి ఉండదు. ఈ చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల ప్రసూతి మరణాల ముప్పు పెరగడంతో పాటు, బాధితుల్లో తీవ్రమైన రక్తహీనత సంభవిస్తుంది. వీరికి పుట్టే శిశువులు కూడా తరచుగా తక్కువ బరువుతో లేదా పోషకాహార లోపంతో జన్మిస్తారు, ఇది ఒక బలహీనమైన తరాన్ని సృష్టించే ప్రమాదం ఉంది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే గర్భధారణలు ఆ బాలికల విద్యావకాశాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. పాఠశాల చదువు మధ్యలో ఆగిపోవడంతో వారు ఆర్థికంగా ఇతరులపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడి పేదరికంలో మగ్గిపోతున్నారు. పోక్సో చట్టం కింద మైనర్లతో లైంగిక సంబంధం పెట్టుకోవడం అత్యంత కఠినమైన నేరం అయినప్పటికీ, చాలా కేసుల్లో నిందితులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం సమాజంలో పరువు పోతుందనే భయం. సామాజిక బహిష్కరణకు గురవుతామనే ఆందోళనతో బాధితురాలి కుటుంబ సభ్యులు నిందితులతో ప్రాథమిక దశలోనే రాజీ పడుతున్నారు. ఈ రాజీ ధోరణి నేరగాళ్లకు వరంలా మారి మరిన్ని అరాచకాలు జరగడానికి ప్రేరణ నిస్తోంది. ప్రభుత్వాలు బాధితులకు ఆర్థిక సాయం, బీమా వంటి పథకాలు అందిస్తున్నప్పటికీ, ఆ అమ్మాయిలు కోల్పోయిన బాల్యాన్ని, గౌరవాన్ని తిరిగి తీసుకురాలేవు. చట్టాలు పకడ్బందీగా అమలు కాకపోవడం మరియు సాక్ష్యాధారాల లోపం వల్ల బాధితులకు న్యాయం జరగడంలేదు.

# వాణిజ్య పన్నుల శాఖలో ఏసిటిఓలకు గజిటెడ్ హొదా ఇవ్వండి

**చురకలు విలేఖరి హుజురాబాద్, డిసెంబర్, 20:** తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తేదీ 23 2 2017 రోజు అప్పటి వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఏ అనిల్ కుమార్ మరియ రాష్ట్ర రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ మిశ్రా కు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన ఈ శాఖలో పనిచేస్తున్న ఏ సిటీ ఓ లకు గజిటెడ్ హొదా వెంటనే కల్పించండి అని సంఘం పక్షాన లేఖలు ఇవ్వగా దాదాపు 8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు గజిటెడ్ హొదా కల్పించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మొదటి పి ఆర్ సి కమిషన్ రికమండేషన్ చేయటం జరిగింది మళ్లీ రెండో పి ఆర్ సి కమిషన్ గతంలోనే రికమండేషన్ చేయటం జరిగింది కనుక దీనిని వెంటనే అమలు చేయండి అని లేఖ రాయడం జరిగింది జే ఏ డి సర్వీసెస్ రికమండేషన్ చేయటం జరిగింది ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఖజానాపై ఎటువంటి భారం పడదు అని వారు కూడా ఏ సి టి ఓ లకు గజిటెడ్ హొదా ఇవ్వండి అని తెలియజేశారు మళ్లీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ కూడా ఒక లేఖలో గ్రూప్2లో ఎక్కువ మార్కులు వచ్చిన వారిని వాణిజ్య పనుల శాఖలో ఏ సిటీ ఓ గా భర్తీ చేయడం జరుగుతుంది తక్కువ మార్కులు వచ్చినవారు కోపరేటివ్ రిజిస్టర్ సబ్ రిజిస్టర్ ఎస్ టి ఓ డిప్యూటీ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇలాంటి వారిని ఆ శాఖలలో భర్తీ చేయటం జరిగింది ఇప్పుడు ఒక వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు గజిటెడ్ హొదా రాక ఈ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఏసీటీ ఓలు నాన్ గజిటెడ్ గా ఉన్నారు మిగిలిన శాఖలలో గ్రూప్ టు ద్వారా నియామకమైన డిప్యూటీ తాసిల్దార్ ఎస్ టి ఓ కోపరేటివ్ రిజిస్టర్ సబ్ రిజిస్టార్ మున్సిపల్



కమిషనర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరు అందరూ గజిటెడ్ హొదాలో ఆ శాఖలో కొనసాగుతున్నారు గ్రూప్ టు ద్వారా నియామకమైన ఏ సి టి ఓ తప్ప మిగతా గ్రూప్ టు ద్వారా నియామకమైన అధికారులు గజిటెడ్ గా కొనసాగుతున్నారు ఇంత అన్యాయమా సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నుండి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు గెజిటెడ్ హొదా జీవో నెంబర్ 212 ద్వారా ఏ సి టి ఓ గెజిటెడ్ హొదా పొంది దాదాపు నాలుగు సంవత్సరాలు గడుస్తుంది అదే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసిటిఓ లకు గెజిటెడ్ హొదా ఇప్పటివరకు దక్కలేదు 8 సంవత్సరాల నుండి సుదీర్ఘమైన ప్రశాంత వాతావరణంలో పోరాటం చేస్తున్న సంఘం తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ఉద్యోగ సోదరులు అందరూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మంత్రుల వద్ద పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు ఎమ్మెల్సీ ల వద్ద వెళ్లి మాకు ఇంత అన్యాయం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుంది కనుక మాకు న్యాయం చేయండి అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన వారికి లేఖలు ఇవ్వగా వారు వారి ఎమ్మెల్యేల లేఖలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖలు ఇవ్వడం జరిగింది సీఎం రేవంత్ రెడ్డి గారి కార్యాలయం నుండి చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు కార్యాలయానికి లేఖ వెళ్లింది అక్కడినుండి మళ్లీ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు వాణిజ్య పనుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రఘునంద రావు వద్ద నుండి ఫైల్ ఫుట్ అప్ ఐ ఆర్థిక శాఖ అక్కడి నుండి జెడి సర్వీసెస్ అక్కడి నుండి మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు కార్యాలయంలో ఏ సి టి ఓ లకు సంబంధించిన ఫైలు ఇప్పటివరకు పెండింగ్లో ఉంది ఈ ఒక్క ఫైల్ ను కదలి రావాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఇన్ని సంవత్సరాల నుండి ఓపికతో ఉన్న వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సిటీ ఓలకు గెజిటెడ్ హొదా దక్కాలంటే ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డి సిఎస్ రామకృష్ణ రావు లకు విజ్ఞప్తి చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండుసార్లు శాసనసభ సమావేశాలలో మజ్లీస్ పార్టీ శాసనసభ పక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నించడం జరిగింది అప్పటి ప్రభుత్వం కూడా ఏ సి టి ఓ లో న్యాయం దక్కలేదు తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం క్రితం ఏర్పాటైన మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదటి శాసనసభ లో కూడా మజ్లీస్ పార్టీ శాసన పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నించడం జరిగింది ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు న్యాయం జరగలేదు అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ శాసన సభ్యుల వద్దకు వెళ్లి వారికి మా వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు న్యాయం జరగడానికి మీ వంతు కృషి చేయాలని వారిని అడగడంతోనే మంత్రులు పొన్నం ప్రభాకర్ సీతక్క కొండ సురేఖ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ తోపాటు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు బిజెపి పార్టీ శాసన పక్ష నాయకులు అల్లాటి మహేశ్వర్ రెడ్డి సిపిఐ శాసన పక్ష నాయకుడు కొనమని సాంబశివరావు బి ఆర్ ఎస్ పార్టీ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు జి వెంకట్ స్వామి జి వినోద్ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి తో పాటు ఎంతోమంది శాసనసభ్యులు లేఖలు ఇచ్చినప్పటికి కూడా ఈ సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాకపోవటం చాలా బాధాకరమైన విషయమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు వెంటనే గజిటెడ్ హొదా ఇవ్వాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామ కృష్ణా రావు లకు విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు

# తెలంగాణలో విద్యారంగ ప్రాముఖ్యత.... అక్షరాస్యత శాతం

మానవ వనరుల అభివృద్ధికి విద్యకు చాలా ప్రాముఖ్యత ఉంది .వనరుల అభివృద్ధి ప్రాధాన్యత ప్రాముఖ్యం అందరికీ తెలుసు. భౌతిక మూలధన సంపద లాగానే మానవ మూలధనం అక్షరాస్యత విద్య శిక్షణల ద్వారా వృద్ధి చెందుతుంది. భౌతిక మూలధన సంపాదన వృద్ధి చేస్తే ఎక్కువ ఆదాయం సంపాదించడానికి తోడ్పడుతుంది. విద్య వల్ల జ్ఞానం నైపుణ్యం పెరుగుతుంది. తత్పరితంగా శ్రామికుల ఉత్పాదన శక్తి పెరుగుతుంది. విద్య వల్ల ఉద్యోగ ఆదాయ ఆర్జన అవకాశాలు మెరుగవుతాయి. ఆధునిక దృక్పథం పెరుగుతుంది. మానవ అభివృద్ధికి సంబంధించిన మూడు అంశాలలో అక్షరాస్యతకు ప్రధానమైంది. మానవ అభివృద్ధి నివేదిక యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (యు ఎన్ డి పి) పేర్కొన్నాయి. ప్రజలు పాఠశాలకు, కళాశాలకు వెళ్లి చదువుకోడాన్నే అక్షరాస్యత అంటారు. తెలంగాణ జిల్లాల్లో విద్యా స్థాయి విశ్లేషణలు:1. ప్రాథమిక విద్యా స్థాయి.2 ప్రాథమికోన్నత విద్యాస్థాయి 3. మాధ్యమిక విద్యా స్థాయి 4 జూనియర్ కళాశాలల విద్యాస్థాయి,5. డిగ్రీ కళాశాలల విద్యాస్థాయి 6.పీజీ డిగ్రీ కళాశాలల విద్యాస్థాయి. ఇంటర్మీడియట్ కళాశాల విద్యాస్థాయి: ఉన్నత పాఠశాల విద్య తర్వాత డిగ్రీ స్థాయికి పూర్వం ఉన్న రెండు సంవత్సరాల విద్యను జూనియర్ కళాశాలలో బోధిస్తారు. దీనిని ఇంటర్ విద్య అంటారు. ఈ కళాశాలలకు సంబంధించిన 2013 మరియు 2014 సంవత్సరాలలో తెలంగాణలో 3వేల జూనియర్ కళాశాలలు పనిచేశాయి. వాటిలో నాలుగు లక్షల పైగా విద్యార్థులు చదువుకున్నారు. వీరికి చదువు చెప్పిన ఆధ్యాపకులు సుమారు 26,300 మంది. 16 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని నియమించడం జరిగింది. ఈ సంఖ్యను ఉదాహరణగా ఉన్నాయి. జిల్లాకు సకటున 300 కళాశాలలు ఉన్నాయి. వాటిలో రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాలు అగ్రగాములు కాగా వెనుకబడిన అదిలాబాద్ జిల్లా 192 కంటే నిజాంబాద్ 163 జిల్లాలో కళాశాల సంఖ్య తక్కువ. అయితే కొన సాగుతున్న ఈ కళాశాలలకు నియామకమైన ఆధ్యాపకుల సంఖ్య కొంత భిన్నంగా ఉంది .సాపేక్షంగా రంగారెడ్డి జిల్లాలో 4600, హైదరాబాద్ జిల్లాలో 3 వేలకు పైగా ఆధ్యాపకులను నియమించడం జరిగింది. వెనుకబడిన అదిలాబాద్ జిల్లాలో సుమారు 1800 మంది ఆధ్యాపకులు మాత్రమే ఉన్నారు. తెలంగాణలోని జూనియర్ కళాశాలలు: తెలంగాణలో మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం జూనియర్ కళాశాలల సంఖ్య 259, ఇందులో చదువుతున్న విద్యార్థుల సంఖ్య 31 517 మంది, రెండవది రంగారెడ్డి జిల్లా ఇందులో కళాశాలల సంఖ్య 567 ఇందులో చదువుతున్నవారు 96,990 మంది, మూడవది హైదరాబాద్ ఇందులో 427 జూనియర్ కళాశాలలు ఉండగా 6366 మంది విద్యార్థులు చదువుతున్నారు. మెదక్ 29 జూనియర్ కళాశాలలో ఉండగా 23,0,88 మంది విద్యార్థులు చదువుతున్నారు. నిజామాబాద్ జిల్లాలో 163 జూనియర్ కళాశాలలు ఉండగా 26,752 మంది విద్యార్థులు చదువుతున్నారు. అదిలాబాద్ జిల్లాలో 192 జూనియర్ కళాశాలలో ఉండగా 20493 విద్యార్థులు చదువుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 318 జూనియర్ కళాశాలలో ఉండగా 42,983 మంది విద్యార్థులు చదువుతున్నారు. వరంగల్ జిల్లాలో 340 జూనియర్ కళాశాలలో ఉండగా 44,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఖమ్మం జిల్లాలో 226 జూనియర్ కళాశాలలో ఉండగా 20439 మంది చదువుతున్నారు. నల్గొండ జిల్లాలో 299 జూనియర్ కళాశాలలో ఉండగా 36,120 మంది విద్యార్థులు చదువుతున్నారు. మొత్తంగా తెలంగాణలోని జూనియర్ కళాశాల సంఖ్య 3007కు చేరింది, విద్యార్థుల సంఖ్య 4,15,026 వరకు ఉన్నారు. తెలంగాణలో డిగ్రీ కళాశాల విద్య: అవి భాగ్య ఆంధ్రప్రదేశ్లో జిల్లాల వారీగా డిగ్రీ కళాశాల వివరాలు ప్రకటించడం జరగలేదు. కానీ విశ్వవిద్యాల వారిగా ప్రకటించడం జరిగింది. అయితే ఈ సమాచారం ప్రభుత్వ కళాశాలకు సంబంధించింది మాత్రమే. ప్రైవేట్ విద్యా విషయాల దత్తాంశాలు సులభంగా లభించలేదు. కావున ఇక్కడ పొందుపరచడం లేదు. తెలంగాణలో ప్రైవేట్ రంగం: తెలంగాణలో ప్రైవేటు విద్య ప్రభుత్వ రంగం కంటే విస్తృతంగా వ్యాపించి ఉంది వాటి వివరాలు ప్రస్తుతం అనవసరం. తెలంగాణలో గల విశ్వవిద్యాలయాలు. తెలంగాణలో విశ్వవిద్యాలయాల వారీగా డిగ్రీ కళాశాలలో వరసగా ఉస్మానియా విశ్వవిద్యాలయం కింద మొత్తం డిగ్రీ కాలేజీలు 51 ఉండగా ఇందులో 42,691 మంది విద్యార్థులు చదువుతున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో మొత్తం 35 డిగ్రీ కళాశాల ఉండగా ఇందులో 2362 మంది విద్యార్థులు చదువుతున్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో మొత్తం 14 డిగ్రీ కళాశాలలో ఉండగా ఇందులో 8,121 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో మొత్తం 15 డిగ్రీ కళాశాలలో ఉండగా 13,464 మంది విద్యార్థులు చదువుతున్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మొత్తం 11 డిగ్రీ కళాశాలలో ఉండగా ఇందులో 11312 మంది విద్యార్థులు చదువుతున్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో 11 డిగ్రీ కళాశాలలో ఉండగా ఇందులో 1013 మంది విద్యార్థులు చదువుతున్నారు.తెలంగాణలో ఉన్న విశ్వవిద్యాలయాలు: ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్, కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్, తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్గొండ, పాలమూరు విశ్వవిద్యాలయం మహబూబ్నగర్, శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్, కాళోజి నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయం వరంగల్, జేఎన్టీయూ విశ్వవిద్యాలయం హైదరాబాద్, జేఎన్ ఆర్కిటెక్చర్ లలిత కళా విశ్వవిద్యాలయం, ఆర్ జేయుకేటి జేఎన్ఏ విశ్వవిద్యాలయం ప్రాంగణం హైదరాబాద్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగ,ర్ పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, శ్రీ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం హైదరాబాద్, పిఎస్ తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ ఇఫ్లు హైదరాబాద్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం హైదరాబాద్, ఐసిఎఫ్ హైదరాబాద్, ఐఐటిఐ హైదరాబాద్, ట్రిబుల్ ఐటీ హైదరాబాద్, ఎన్ఐటి వరంగల్, మొత్తం తెలంగాణ వ్యాప్తంగా 24 ప్రముఖమైన విశ్వవిద్యాలయాలు తెలంగాణలో స్థాపితమై ఉండి విద్యారంగంలో ఎనలేని మరియు ఇవే కాకుండా 335 ఇంజనీరింగ్ కాలేజీలు ఫార్మసీ కాలేజీలు నర్సింగ్ కాలేజీలు ఐటిఐలు ఏ టి సి కళాశాలలో తదితర కళాశాలతో తెలంగాణ విద్యారంగం తెలంగాణ అక్షరాస్యత ఒక వెలుగు వెలుగుతుందని చెప్పడంలో సందేహం లేదు. అక్షరాస్యత పరంగా తెలంగాణ భారతదేశం కంటే తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ క్రమంగా ప్రాథమిక పాఠశాల ఉన్నత విద్య వృత్తి విద్యా పరంగా క్రమంగా ముందు వరసలోకి వస్తుంది.

**పందిరి: శ్రీనివాసులు. ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె (జర్నలిజం)**